# గ్రూప్-1పై విచారణకు మేము రెడీ.. డీఎస్సీపై సీబీఐ విచారణకు మీరు సిద్ధమా?

## చంద్రబాబుకు జగన్ సవాల్

మొదటి పేజి తరువాయి

ఏపీపీఎస్సీ గ్రూప్-1 పోస్టుల భర్తీపై చంద్రబాబు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని జగన్ ధ్వజమెత్తారు. గ్రూప్-1 వ్యవహారంపై సీబీఐ విచారణకు తాము సిద్ధంగా ఉన్నామని, డీఎస్సీ కుంభకోణంపై సీబీఐ విచారణకు చంద్రబాబు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. డీఎస్సీపై దర్యాప్తు చేయాలని ఇప్పటికే కేంద్రాన్ని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. గ్రూప్-1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ గురించి వివరించారు. 2019 ఎన్నికలకు ముందు అప్పటి టీడీపీ ప్రభుత్వమే హడావిడిగా ఈ నోటిఫికేషన్ ఇచ్చిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాకముందే మే 26న ప్రిలిమ్స్ పరీక్ష కూడా పూర్తయిందని గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ప్రిలిమ్స్ ఫలితాలు ప్రకటించి, 2020 డిసెంబర్‌లో మెయిన్స్ నిర్వహించామని తెలిపారు. టీడీపీ హయాంలోనే జరిగిన పరీక్షల్లో ఎంపికైన వారికి ఇప్పుడు రాజకీయ రంగు పులమడం దారుణమని అన్నారు. కోవిడ్ కారణంగా మూల్యాంకనం ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో ఏపీపీఎస్సీ కమిషన్ డిజిటల్ మూల్యాంకనానికి నిర్ణయం తీసుకుందని, అయితే దీనిపై కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారని జగన్ వివరించారు. నోటిఫికేషన్‌లో పేర్కొననందున, హైకోర్టు ఆదేశాల మేరకు డిజిటల్ మూల్యాంకనాన్ని పూర్తిగా పక్కనపెట్టి, మాన్యువల్ పద్ధతిలోనే జవాబు పత్రాలను దిద్దామని స్పష్టం చేశారు. ఆ మార్కుల ఆధారంగానే 163 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చామని, ఈ ప్రక్రియ మొత్తం హైకోర్టు పర్యవేక్షణలోనే జరిగిందని తెలిపారు. ఇప్పుడు సంబంధం లేని డిజిటల్ మూల్యాంకనంపై ఆరోపణలు చేయడం కేవలం ఉద్యోగుల జీవితాలతో ఆడుకోవడమేనని విమర్శించారు. గ్రూప్-1 మూల్యాంకనం హాయ్‌ల్యాండ్‌లో జరిగిందంటూ చేస్తున్న ప్రచారాన్ని జగన్ తీవ్రంగా ఖండించారు. అక్కడ ఎలాంటి మూల్యాంకనం జరగలేదని, ఈ విషయాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం నియమించిన సిట్ కూడా హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొందని గుర్తుచేశారు. తమపై బురద జల్లేందుకు దర్యాప్తు బృందాలను వాడుకోవడం చంద్రబాబుకు అలవాటేనని ఆరోపించారు. నాలుగేళ్లుగా ఉద్యోగాలు చేస్తున్న వారిపై విషం కక్కుతూ, వారి భవిష్యత్తును నాశనం చేయాలని చూడటం సరికాదని జగన్ హితవు పలికారు. ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా చివరకు నిజమే గెలుస్తుందని ఆయన అన్నారు.

### శాసనమండలిలో మంత్రి లోకేశ్ ప్రవేశపెట్టిన

# 5 బిల్లులకు ఏకగ్రీవ ఆమోదం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో పలు కీలక బిల్లులకు ఆమోదం లభించింది. రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ 5 ముఖ్యమైన బిల్లులను సభలో ప్రవేశపెట్టగా, మండలి వాటిని ఏకగ్రీవంగా ఆమోదించింది. విద్యా, గ్రంథాలయ, నైపుణ్యాభివృద్ధి రంగాలలో సంస్కరణల లక్ష్యంగా ప్రభుత్వం ఈ బిల్లులను రూపొందించింది. నేడు జరిగిన శాసనమండలి సమావేశంలో మంత్రి లోకేశ్ ఈ బిల్లులను సభ ముందు ఉంచారు. మండలి ఆమోదించిన బిల్లులలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ గ్రంథాలయాల సవరణ బిల్లు-2026, ఏపీ ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ సవరణ బిల్లు ఉన్నాయి. వీటితో పాటు ఏపీ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ సవరణ బిల్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాసంస్థల (ఉపాధ్యాయుల కేడర్‌లో రిజర్వేషన్) సవరణ బిల్లులను కూడా సభ ఆమోదించింది. రాష్ట్రంలో కొత్తగా ప్రైవేటు నైపుణ్య విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసేందుకు ఉద్దేశించిన ఏపీ ప్రైవేటు నైపుణ్య విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ బిల్లుకు కూడా మండలి ఆమోదముద్ర వేసింది. ఈ బిల్లులకు సభ్యులందరూ మద్దతు తెలపడంతో ఏకగ్రీవంగా ఆమోదం పొందినట్లు ప్రకటించారు.

# ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే బ్రిడ్జిపై 100 కి.మీ వేగంతో వందే భారత్.. ఇదే తొలిసారి

ఢిల్లీ: ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెనగా పేరున్న చీనాబ్ రైల్ బ్రిడ్జిపై తొలిసారిగా వందే భారత్ రైలు గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించింది. కత్రా-బనిహాల్ రైలు మార్గంలో గరిష్ఠ వేగ పరిమితిని 100 కిలోమీటర్లకు పెంచేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ అనుమతి ఇచ్చిన నేపథ్యంలో ఈ వేగంతో రైలు నడిచింది. జమ్మూ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఉచిత్ సింఘాల్ గురువారం ఈ విషయాన్ని వెల్లడించారు. వేగం పెరగడంతో ప్రయాణ సమయం తగ్గడంతో పాటు జమ్మూ-కశ్మీర్ మధ్య రైలు కనెక్టివిటీ మరింత మెరుగుపడుతుందని తెలిపారు. శ్రీ మాతా వైష్ణోదేవి కత్రా నుంచి బనిహాల్ వరకు ఉన్న 111 కిలోమీటర్ల కొత్త బ్రాడ్‌గేజ్ రైలు మార్గంలో రైళ్లను గరిష్ఠంగా గంటకు 100 కిలోమీటర్ల వేగంతో నడిపేందుకు అనుమతి లభించింది. ఇంతకుముందు కత్రా-సంగల్దాన్ మార్గంలో గరిష్ఠ వేగం 85 కిమీ, సంగల్దాన్-బనిహాల్ మార్గంలో 75 కి.మీగా ఉండేది. అన్ని నిర్దేశిత భద్రతా ప్రమాణాలను పరిశీలించిన తర్వాతే వేగాన్ని పెంచేందుకు అనుమతి ఇచ్చినట్లు నార్తర్న్ రైల్వే తెలిపింది. కొత్త వేగ పరిమితితో కత్రా నుంచి బనిహాల్ మధ్య ప్రయాణ సమయం మరింత తగ్గనుంది. దీంతో ప్రయాణికులకు వేగవంతమైన, సురక్షితమైన, సౌకర్యవంతమైన రైలు ప్రయాణం అందుబాటులోకి వస్తుందని రైల్వే అధికారులు తెలిపారు. రైలు కనెక్టివిటీ మెరుగుపడటంతో పర్యాటకం, వాణిజ్యం, స్థానిక ఆర్థిక కార్యకలాపాలకు కూడా ఊతం లభించే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. జమ్మూ-కశ్మీర్‌లోని చీనాబ్ రైల్ బ్రిడ్జి ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెనగా గుర్తింపు పొందింది. ఇది చీనాబ్ నదీ మట్టానికి 359 మీటర్లు (1,178 అడుగులు) ఎత్తులో నిర్మించారు. ఈ వంతెన ఈఫిల్ టవర్ కంటే 35 మీటర్లు ఎత్తులో ఉండటం విశేషం. దీని పొడవు సుమారు 1,315 మీటర్లు. ఉక్కు, కాంక్రీట్‌తో నిర్మించిన ఈ ఆర్చ్ బ్రిడ్జి బలమైన గాలులు, భూకంపాలను తట్టుకునేలా రూపొందించారు.

### ‘శుద్ధీకరణ’ ఘటనపై ఖర్గే ఆవేదన..

# పార్టీ నేతల మౌనంపై అసంతృప్తి

ఢిల్లీ: ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో తన సభ జరిగిన ప్రదేశాన్ని శుద్ధి చేయడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనను ఖండిస్తూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ)లోని పలువురు నేతలు బహిరంగంగా స్పందించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలను ఉటంకిస్తూ ఎన్డీటీవీ వెల్లడించింది. ఆగస్టు 8న హల్ద్వానీలోని రామ్‌లీలా మైదానంలో ఖర్గే ‘విజయ్ శంఖనాద’ సభలో పాల్గొన్నారు. రెండు రోజుల తర్వాత ఆగస్టు 10న ‘శ్రీరామ్ సేన’కు చెందిన కార్యకర్తలు అక్కడ శుద్ధి హోమం నిర్వహించారు. ఈ ఘటనపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. ఢిల్లీలో బుధవారం జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో ఖర్గే ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు సమాచారం. ఘటన జరిగిన తర్వాత పలువురు సీడబ్ల్యూసీ సభ్యులు తనకు బహిరంగంగా మద్దతు ఇవ్వలేదని ఆయన బాధపడ్డారని పార్టీ వర్గాలు తెలిపాయి. అయితే ఖర్గే ఎవరినీ ప్రత్యేకంగా పేరుపెట్టి విమర్శించలేదని సమాచారం. కొందరు సీనియర్ నేతలు ఈ ఘటనపై గట్టిగా స్పందించకపోవడంపై ఆయన అసంతృప్తిగా ఉన్నట్లు సమావేశంలో వ్యవహరించిన తీరును బట్టి తెలుస్తోందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ అంశాన్ని ఖర్గే గురువారం రాజ్యసభలో కూడా ప్రస్తావించారు. హల్ద్వానీలో తన సభ వేదికను శుద్ధి చేయడం తనను అవమానించినట్లుగా అనిపించిందని అన్నారు. “నన్ను రక్షించండి అని ఎవరినీ అడగలేదు. నాకు పోరాడే శక్తి ఉంది. పోరాడుతూనే ఉంటాను. కానీ హల్ద్వానీలో వేదికను శుద్ధి చేయడం వల్ల అంటరానితనం బాధను అనుభవించాను” అని ఖర్గే పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులపై అంటరానితనం నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఖర్గే వ్యాఖ్యలపై రాజ్యసభలో కేంద్ర మంత్రి జేపీ నడ్డా స్పందించారు. హల్ద్వానీ ఘటన దురదృష్టకరమని అన్నారు. ఈ ఘటనలో బీజేపీ నేతలు, కార్యకర్తలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. దీనిపై విచారణ జరుపుతామని హామీ ఇచ్చారు. మరోవైపు కాంగ్రెస్ మాత్రం శుద్ధీకరణ కార్యక్రమం నిర్వహించిన వారికి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో సంబంధాలు ఉన్నాయని ఆరోపించింది. ఈ ఘటన వెనుక దళితుల పట్ల వివక్షతో కూడిన ఆలోచనా ధోరణి ఉందని విమర్శించింది. బీజేపీ మాత్రం ఆ కార్యక్రమానికి దూరంగా ఉంటూ శుద్ధీకరణ చర్యను ఖండించింది.

# రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ.. పొంగులేటిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్

హైదరాబాద్: తెలంగాణలోని రెవెన్యూ శాఖలో నిషేధిత భూముల (22ఏ) పేరుతో బహిరంగంగా దందాలు, వేధింపులు సాగుతున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు సంచలన బహిరంగ లేఖ రాశారు. ఈ అక్రమాలకు కేంద్ర బిందువుగా ఉన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. చట్టప్రకారం నిషేధిత భూముల రిజిస్ట్రేషన్లు అడ్డుకోవాల్సిన 22ఏ నిబంధనను, ప్రైవేట్ ఆస్తులపై కావాలనే కృత్రిమ వివాదాలు సృష్టించి డబ్బులు గుంజడానికి వాడుకుంటున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ నుంచి ప్రారంభించి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో హెచ్ఎండీఏ (ఎవీణూ) అనుమతులు ఉన్న వేలాది ప్లాట్లు, నివాసాలను ఏకపక్షంగా నిషేధిత జాబితాలో చేర్చి సామాన్యులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల క్రితమే క్రమబద్ధీకరించిన అర్బన్ ల్యాండ్ సీలింగ్ (ఖూజ) భూములను, క్లియర్ రిజిస్టర్డ్ పత్రాలు ఉన్న ఆస్తులను మళ్లీ నిషేధిత జాబితాలో చేర్చడం తీవ్ర దుర్మార్గమని విమర్శించారు. రెవెన్యూ శాఖలో ఏకంగా 30 శాతం కమీషన్ల రాకెట్ నడుస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. ఒకసారి 22ఏ జాబితాలో పెట్టిన భూములను మళ్లీ తొలగించాలంటే మార్కెట్ విలువలో 30 శాతం కమీషన్లు ఇవ్వాలని దళారులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ప్రత్యేకించి ఓఆర్ఆర్ పరిసరాల్లో ఉన్న అత్యంత విలువైన భూములను బ్లాక్ చేసి, రాజకీయ పలుకుబడి ఉన్న బినామీ సంస్థలతో 50:50 జాయింట్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్లకు ఒప్పుకోవాలని యజమానులపై ఒత్తిడి తెస్తున్నారని ధ్వజమెత్తారు. యాదాద్రి జిల్లాలో 40 వేల ఎకరాలను ఈ జాబితాలో పెట్టారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వయంగా బయటపెట్టినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 22ఏ జాబితాలో కొత్తగా చేర్చిన, అలాగే తొలగించిన ప్రతి భూమి వివరాలపై హైకోర్టు మాజీ న్యాయమూర్తితో స్వతంత్ర విచారణ, ఫోరెన్సిక్ ఆడిట్ జరిపించాలని కోరారు. జిల్లాల వారీగా ఈ నిషేధిత భూముల జాబితాను పబ్లిక్ డొమైన్‌లో ఉంచి పారదర్శకత నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఒక అవినీతి మంత్రిని కాపాడేందుకు ప్రజల నమ్మకాన్ని పణంగా పెడుతున్నారని, రాహుల్ గాంధీ వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# దక్షిణాది రాష్ట్రాలు ఏకతాటిపైకి రావాలి.. మన మధ్య బలమైన సహకారం అవసరం

మొదటి పేజి తరువాయి

పరిరక్షణ కోసం అన్ని రాష్ట్రాలు సహకారంతో ముందుకు సాగాలని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ పిలుపునిచ్చారు. చెన్నైలో 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పలు కీలక అంశాలను ప్రస్తావించారు. దేశ జీడీపీలో 30 శాతానికి పైగా వాటా కలిగిన దక్షిణాది రాష్ట్రాలు తయారీ, ఎగుమతులు, సేవల రంగాల్లో కేంద్రంగా నిలుస్తున్నాయని ఆయన గుర్తుచేశారు.

ఆర్థిక కూటమిగా ఎదగాలి

తయారీ జోన్లు, లాజిస్టిక్స్ పార్కులు, ఫ్రైట్ కారిడార్ల ద్వారా దక్షిణ ప్రాంతం ఒక సమీకృత ఆర్థిక కూటమిగా పనిచేయాలని సీఎం విజయ్ ఆకాంక్షించారు. బెంగళూరులోని బొమ్మసంద్ర నుంచి హోసూర్ వరకు మెట్రో రైలు విస్తరణను స్వాగతించిన ఆయన, ఇది అంతర్రాష్ట్ర సహకారానికి ఒక నమూనా అని అభివర్ణించారు. ఈ పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. ‘డ్రగ్స్ రహిత దక్షిణ భారతం’ కోసం మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై నిఘా సమాచారాన్ని పంచుకుంటూ, కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలపై నియంత్రణ, అనధికార పంపిణీపై చర్యలు తీసుకోవాలని కోరారు.

### సముద్ర తీరంతో అభివృద్ధి

దక్షిణాది అభివృద్ధిలో బ్లూ ఎకానమీకి ప్రాధాన్యత ఇవ్వాలని విజయ్ అన్నారు. 1,076 కిలోమీటర్ల తీరప్రాంతం ఉన్న తమిళనాడు.. పోర్టులు, తీరప్రాంత నౌకాయానం, మత్స్య పరిశ్రమ, సముద్ర ఆధారిత పరిశ్రమలు, పర్యాటకం వంటి రంగాల్లో ఇతర రాష్ట్రాలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఆర్థిక సమాఖ్య విధానంపై మాట్లాడుతూ.. రాబోయే ఫైనాన్స్ కమిషన్ నిధుల కేటాయింపులో రాష్ట్రాల అవసరాలు, పనితీరు రెండింటినీ పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. జనాభా నియంత్రణలో విజయవంతమైన రాష్ట్రాలకు నష్టం జరగకూడదని, జీఎస్టీ తర్వాత పన్ను రేట్లను నిర్ణయించుకునే స్వేచ్ఛ రాష్ట్రాలకు ఉండాలని అన్నారు.

అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాల్లో కోర్టు తీర్పులు, ట్రిబ్యునల్ అవార్డులను అమలు చేయడం ద్వారా దిగువ రాష్ట్రాల హక్కులను కాపాడాలని విజయ్ డిమాండ్ చేశారు. కావేరీ జలాల విషయంలో ఆదేశాలను సకాలంలో అమలు చేయాలని, ముల్లపెరియార్ డ్యామ్ భద్రత, నీటి నిల్వను 152 అడుగులకు పెంచే అంశం న్యాయస్థానాల నిర్ణయాల మేరకే జరగాలని స్పష్టం చేశారు. నీట్ పరీక్షపై తమిళనాడు వ్యతిరేకతను పునరుద్ఘాటించిన ఆయన.. ఇది గ్రామీణ, పేద విద్యార్థులకు నష్టం చేస్తుండటంతో రాష్ట్ర కోటాలోని మెడికల్, డెంటల్, ఆయుష్ సీట్లను 12వ తరగతి మార్కుల ఆధారంగా భర్తీ చేసేందుకు అనుమతించాలని కేంద్రాన్ని కోరారు. జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన కారణంగా డీలిమిటేషన్ ప్రక్రియలో ఏ రాష్ట్రం కూడా పార్లమెంటరీ ప్రాతినిధ్యాన్ని కోల్పోకుండా చట్టపరమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. “బలమైన రాష్ట్రాలతోనే దేశం బలోపేతమవుతుంది. విభేదాలను చర్చలు, పరస్పర గౌరవం, చట్ట పాలన ద్వారా పరిష్కరించుకోవడానికి తమిళనాడు సిద్ధంగా ఉంది” అని ఆయన చెప్పుకొచ్చారు.

# విభజన సమస్యల పరిష్కారానికి కేంద్రం చొరవ చూపాలి




అమరావతి: కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన మహాబలిపురంలో జరిగిన 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దక్షిణాది రాష్ట్రాల సమగ్రాభివృద్ధికి సంబంధించిన ఒక స్పష్టమైన బ్లూప్రింట్‌ను ఆవిష్కరించారు. సహకారం, సమన్వయంతోనే దక్షిణాది రాష్ట్రాలు ఆర్థికంగా పురోగమించగలవని ఆయన ఉద్ఘాటించారు. ఈ సమావేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ఏపీ, కర్ణాటక, తమిళనాడును అనుసంధానిస్తూ కుప్పం మీదుగా బుల్లెట్ ట్రైన్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అమరావతి-బెంగళూరు-చెన్నై నగరాలను కలుపుతూ సమగ్ర రవాణా వ్యవస్థ, దక్షిణాది రాష్ట్రాల మధ్య ఉమ్మడి లాజిస్టిక్స్ నెట్‌వర్క్ అవసరమని సూచించారు. దేశ జీడీపీలో దాదాపు 31% వాటా ఉన్న దక్షిణాది రాష్ట్రాలు, ‘వికసిత్ భారత్’ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని, 2047 నాటికి 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తిరుపతి నుంచి కాశీ, అయోధ్య, చార్‌ధామ్ వరకు ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేయాలని కూడా కోరారు.

గోదావరి-కావేరి అనుసంధానంపై కీలక సూచన

గోదావరి-కావేరి నదుల అనుసంధానంతో 500 టీఎంసీల నీటిని మళ్లించవచ్చని, తద్వారా తమిళనాడు తాగు, సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చంద్రబాబు వివరించారు. ఈ విషయంలో ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నదుల అనుసంధాన ప్రాజెక్టులకు కాలపరిమితితో కూడిన డీపీఆర్‌లు, అనుమతులు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరారు.

విభజన సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి

అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను కూడా ఆయన కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. 12 ఏళ్లుగా విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10 సంస్థల విభజన పూర్తికాలేదని, ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం వేగంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం, సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి ప్రాజెక్టులకు కేంద్రం అందిస్తున్న సహకారాన్ని ప్రస్తావించారు. దుగరాజపట్నం పోర్టు, రిఫైనరీ, విశాఖ-విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగంపై ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి. “సీనియర్ నాయకుడిగా చంద్రబాబు విశాల దృక్పథంతో అన్ని రాష్ట్రాల అభివృద్ధి గురించి మాట్లాడారు” అని కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కొనియాడారు.

# ‘స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నారు’.. కాంగ్రెస్‌పై అమిత్ షా ఫైర్

ఢిల్లీ: వందేమాతరం విషయంలో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. పార్టీ కార్యక్రమాల్లో వందేమాతరం తొలి రెండు చరణాలనే పాడాలన్న నిర్ణయంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇది సాధారణ నిర్ణయం కాదని.. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను అవమానించడమేనని ఆరోపించారు. 1937లో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాన్ని మళ్లీ అమలు చేయడం ద్వారా అప్పటి తప్పిదాన్ని పునరావృతం చేస్తోందని విమర్శించారు. “1937లో ముస్లిం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ వందేమాతరాన్ని రెండు భాగాలుగా చేసింది. అదే దేశ విభజనకు బీజం వేసింది. అక్కడి నుంచి ద్విజాతి సిద్ధాంతానికి బలం వచ్చింది. చివరకు దేశం విడిపోయి పాకిస్థాన్ ఏర్పడింది” అని షా ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ మళ్లీ అదే నిర్ణయాన్ని అమలు చేస్తోందని అన్నారు. బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిందని షా పేర్కొన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ బంకించంద్రుడి గొప్ప రచనను మాత్రమే కాదు.. “వందేమాతరం” అంటూ ఉరికంబాలు ఎక్కిన లక్షలాది మంది స్వాతంత్ర్య సమరయోధులను కూడా అవమానిస్తోందని విమర్శించారు. ఎన్నో ఏళ్లు జైళ్లలో గడిపిన వీరుల త్యాగాలను కూడా విస్మరిస్తోందని అన్నారు. వందేమాతరం రచనకు 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చారిత్రక తప్పిదాన్ని సరిదిద్దే ప్రయత్నం చేసిందని షా తెలిపారు. దేశ ఐక్యతను మరింత బలోపేతం చేసేందుకు పూర్తి వందేమాతరాన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో పాడేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. దీనికి అధికారిక మార్గదర్శకాలు కూడా జారీ చేశామని వెల్లడించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ మాత్రం పార్లమెంట్ నిర్ణయాన్ని కాదని.. 1937 నాటి పార్టీ తీర్మానాన్ని అమలు చేస్తోందని షా విమర్శించారు. కాంగ్రెస్ మళ్లీ బుజ్జగింపు రాజకీయాలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. దేశ ప్రజలు ఈ నిర్ణయాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చిన 80 ఏళ్ల తర్వాత కూడా ఇలాంటి నిర్ణయాలను దేశ ప్రజలు సహించబోరని అన్నారు. కాగా, కాంగ్రెస్ మాత్రం తమ నిర్ణయాన్ని సమర్థించింది. 1937లో మహాత్మా గాంధీ, నెహ్రూ, రవీంద్రనాథ్ ఠాగూర్, సుభాష్ చంద్రబోస్, సర్దార్ పటేల్ తదితర అగ్రనేతలు ఉన్న సమయంలో తీసుకున్న నిర్ణయాన్నే ఇప్పుడు పాటిస్తున్నామని కేసీ వేణుగోపాల్ తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో తొలి రెండు చరణాలనే పాడతామని స్పష్టం చేశారు. వందేమాతరం, జాతీయ గీతం తమకు భావోద్వేగ అంశాలని.. బీజేపీ మాత్రం దీనిని రాజకీయ అంశంగా మార్చిందని విమర్శించారు.

## అక్టోబర్ 1 నుంచి ఎస్‌బీఐ కొత్త రూల్.. ఐదోసారి డబ్బు తీస్తే..!

ఢిల్లీ: ఎస్‌బీఐలో బేసిక్ సేవింగ్స్ ఖాతా ఉందా? అయితే అక్టోబర్ 1 నుంచి నగదు తీసుకునేటప్పుడు లెక్క చూసుకోవాల్సిందే. నెలలో నాలుగు సార్లు మాత్రమే ఉచితంగా నగదు తీసుకోవచ్చు. ఐదోసారి తీసుకుంటే రూ.15తో పాటు జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. ఈ కొత్త నిబంధన సాధారణ సేవింగ్స్ ఖాతాలన్నింటికీ కాదు. ఎస్‌బీఐ ‘బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్’ (బీఎస్‌బీడీ) ఖాతాదారులకు మాత్రమే వర్తిస్తుంది. నాలుగు ఉచిత నగదు ఉపసంహరణల్లో ఎస్‌బీఐ ఏటీఎంలు, ఇతర బ్యాంకుల ఏటీఎంలు, బ్యాంకు శాఖలు, ఏఈపీఎస్ ద్వారా తీసుకునే నగదు కూడా లెక్కలోకి వస్తుంది. మొత్తం నాలుగు సార్లు ఉచితంగా తీసుకున్న తర్వాత, అదే నెలలో మరోసారి నగదు తీసుకుంటే రూ.15తో పాటు జీఎస్టీ వసూలు చేస్తారు. కొత్త నిబంధనలు 2026 అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వస్తాయని ఎస్‌బీఐ తెలిపింది. ఇప్పటివరకు నాలుగు ఉచిత లావాదేవీల లెక్కలో డిజిటల్ లావాదేవీలకు మినహాయింపు ఉండేది. తాజా మార్పుతో ఆ మినహాయింపును తొలగించారు. దీంతో బీఎస్‌బీడీ ఖాతాదారులు నెలవారీ లావాదేవీలపై మరింత జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. బీఎస్‌బీడీ ఖాతాకు కనీస నిల్వ నిబంధన లేదు. చెక్‌బుక్ సదుపాయం ఉండదు. రూపే ఏటీఎం-కమ్ డెబిట్ కార్డు ఉచితంగా ఇస్తారు. ఈ ఖాతా ఉన్నవారు ఎస్‌బీఐలో మరో సేవింగ్స్ ఖాతా కలిగి ఉండరాదని బ్యాంకు స్పష్టం చేసింది.

# తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ.. దర్శనానికి 18 గంటల సమయం

తిరుపతి: తిరుమల శ్రీవారి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లన్నీ పూర్తిగా నిండిపోవడంతో, సర్వదర్శనం క్యూలైన్లు వెలుపల వరకు విస్తరించాయి. ప్రస్తుతం క్యూలైన్లు శిలాతోరణం వరకు చేరుకోవడంతో తిరుమల కొండపై భక్తుల రద్దీ ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతోంది. టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు శ్రీవారి దర్శనం లభించేందుకు సుమారు 18 గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉంటున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టీటీడీ యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేస్తోంది. భక్తులకు తాగునీరు, అల్పాహారం వంటి సౌకర్యాలను సిబ్బంది నిరంతరం పంపిణీ చేస్తున్నారు. మరోవైపు, నిన్న (బుధవారం) శ్రీవారిని మొత్తం 76,464 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 36,913 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. ఒక్కరోజే శ్రీవారి హుండీ ద్వారా రూ. 4.94 కోట్ల ఆదాయం సమకూరినట్లు టీటీడీ అధికారులు తెలిపారు. వారాంతం సమీపిస్తుండటంతో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## 22ఏ భూముల సమస్యకు ఫాస్ట్‌ట్రాక్ పరిష్కారం

హైదరాబాద్: నిషేధిత జాబితా 22ఏ లోని భూముల సమస్యలను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరిస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం వివరాలను వెల్లడించింది. ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి అధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. రెవెన్యూశాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లను ఫోన్లో సంప్రదించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్లు జరిగేలా చూడాలని మంత్రి ఆదేశించారు. 22ఏ జాబితాలో చిక్కుకున్న ప్రైవేటు భూములకు సంబంధించి.. ప్రస్తుత వాస్తవ పరిస్థితి, హక్కుదారుల వద్ద ఉన్న పత్రాలు, గతంలో రిజిస్ట్రేషన్లు, రికార్డుల్లో వివరాలను సమీక్షించిన తరువాతే నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేకపోతే దరఖాస్తుదారులకు స్పష్టంగా వెల్లడించాలని మంత్రి ఆదేశించినట్లు తెలిసింది. మరోవైపు.. సమస్య పరిష్కారమైన చోట సబ్‌రిజిస్ట్రార్లు ప్రజలకు ఫోన్ ద్వారా సమాచారమిస్తూ.. వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచిస్తున్నారు.

### బాలానగర్ పరిధిలో...

‘బాలానగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని సర్వే నంబర్లు 101/1, 101/2, 102, 108, 109, 112, 81లో 3 వేల చ.మీ. స్థలంపై 22ఏ నిషేధం తొలగిపోయింది. ఈ సర్వే నంబర్లలోని భూములకు రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు’ అని బాలానగర్ సబ్‌రిజిస్ట్రార్ వెల్లడించారు.

### పోచారం గ్రామంలోని సర్వే నం.50లో...

‘పోచారం గ్రామంలోని సర్వే నం.50ను ఏపీ హౌసింగ్ బోర్డు భూమిగా పేర్కొంటూ గతేడాది డిసెంబరులో 22ఏలో చేర్చడంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. ఇటీవల కలెక్టర్ నుంచి క్లియరెన్సు రావడంతో రిజిస్ట్రేషన్లు చేస్తున్నాం’ అని నారపల్లి సబ్‌రిజిస్ట్రార్ సునీల్ తెలిపారు.

### కూకట్‌పల్లి అడ్డగుట్ట సొసైటీలో..

తమ సొసైటీలోని 300 ప్లాట్లను నిషేధిత జాబితా నుంచి తొలగించినట్లు అధికారులు వెల్లడించారని కూకట్‌పల్లి అడ్డగుట్ట సొసైటీ చక్రపాణి తెలిపారు. “సొసైటీలోని నంబరు 80సీలోని 250 గజాల స్థలాన్ని నెలరోజుల క్రితం కొనుగోలు చేశా. రిజిస్ట్రేషన్‌కు వెళ్తే 22ఏలో ఉందని తిరస్కరించారు. ఇప్పుడు దానికి ప్రభుత్వం పరిష్కారం చూపడంతో... మంగళవారం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి ఫోన్ వచ్చింది. బుధవారం రిజిస్ట్రేషన్ పూర్తయింది’ అని వివరించారు.

## ‘ఇందిరమ్మ’ రెండో విడతకు వేగంగా కసరత్తు

మొదటి పేజి తరువాయి

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే 2.50 లక్షల ఇళ్లను పేదలకు పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. క్యూర్ పరిధి మినహాయించి రాష్ట్రంలోని 100 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 2,500 చొప్పున ఇళ్లను నిర్మించి ఇవ్వనుంది. రాష్ట్రవ్యాప్తంగా 50 వేల మంది వరకు గుడిసెల్లో నివసిస్తున్నట్లు అధికారుల సర్వేలో తేలింది. రెండో విడతలో వీరందరికీ మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. అలాగే, ‘రూఫ్ పునఃప్రారంభం’ అనే కొత్త పథకం పేరుతో నియోజకవర్గానికి 700 చొప్పున 70 వేల ఇళు మంజూరు చేయనున్నారు. తుది జాబితాను కలెక్టర్ పరిశీలించిన తర్వాత దస్త్రం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వద్దకు వెళ్తుంది. మంత్రి ఆమోదించాక లబ్ధిదారుల పేర్లను అధికారికంగా ప్రకటిస్తారు. ఈ ప్రక్రియ అంతా సెప్టెంబరు 15 నాటికి పూర్తయ్యేలాకసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వం రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.10,400 కోట్లను కేటాయించింది. ఇందులో 1.80 లక్షల ఇళ్లకు ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున రూ.9 వేల కోట్లను, రూఫ్ ఆధునికీకరణలో భాగంగా 70 వేల ఇళ్లకు రూ.2 లక్షల చొప్పున రూ.1,400 కోట్లను అందించనుంది.

మహిళా సంఘాల ద్వారా రూ.లక్ష

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.5 లక్షలను నాలుగు దశలో ఇవ్వనుంది. పునాది దశ దాటిన తర్వాత మొదటి విడత రూ.లక్షను అందిస్తారు. అయితే ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడతలో భాగంగా చాలామంది పేదలు పునాది వరకు ఇళ్లను నిర్మించుకోవడంలో ఆర్థికంగా ఇబ్బంది పడ్డారు. ఈసారి ఆ పరిస్థితి తలెత్తకుండా మహిళా సంఘాల ద్వారా లబ్ధిదారులకు రూ.లక్ష రుణం ముందే ఇచ్చేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పునాది దశ దాటిన తర్వాత ప్రభుత్వం నుంచి జమయ్యే రూ.లక్షను లబ్ధిదారులు మహిళా సంఘానికి తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.

### విద్యాహక్కు చట్టం కింద లక్ష దాటిన ప్రవేశాలు..

# ప్రజా ప్రభుత్వ ఘనతన్న మంత్రి లోకేశ్



అమరావతి: రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యాహక్కు చట్టం (ఆర్టీఈ) అమలులో గణనీయమైన పురోగతి సాధించామని, ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో పేద విద్యార్థుల ప్రవేశాలు భారీగా పెరిగాయని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. నేడు శాసనమండలిలో ఆర్టీఈ ప్రవేశాలపై సభ్యులు కావలి గ్రీష్మ, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పేరాబత్తుల రాజశేఖర్ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి ఈ గణాంకాలే నిదర్శనమని పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. “విద్యాహక్కు చట్టం సెక్షన్ 12(1)(సి) కింద ప్రైవేట్ పాఠశాలల్లో బలహీన వర్గాల విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించే ప్రక్రియను ప్రజాప్రభుత్వం పటిష్ఠంగా అమలు చేస్తోంది. దీని ఫలితంగా 2022-23 నుంచి 2026-27 విద్యా సంవత్సరం వరకు మొత్తం 1,04,046 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాలు పొందారు. పూర్తి పారదర్శకత కోసం అడ్మిషన్ల ప్రక్రియను ఆన్‌లైన్ ద్వారా నిర్వహిస్తున్నాం” అని వివరించారు. గత ప్రభుత్వ హయాంతో పోలిస్తే ప్రవేశాల సంఖ్యలో భారీ వ్యత్యాసం కనిపిస్తోందని లోకేశ్ గణాంకాలతో సహా వివరించారు. ‘‘2022-23 విద్యా సంవత్సరంలో కేవలం 2,203 మంది విద్యార్థులు మాత్రమే ఆర్టీఈ కింద ప్రవేశాలు పొందారు. కానీ, ప్రజాప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదే, అంటే 2024-25లో, ఈ సంఖ్య ఏకంగా 29,000కు పెరిగింది. అదేవిధంగా, 2026-27లో 28,742 మంది విద్యార్థులకు ప్రైవేట్ స్కూళ్లలో సీట్లు లభించాయి. ఇది మా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం” అని అన్నారు. విద్యాహక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రభుత్వం విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టిందని, దాని ఫలితంగానే అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు పెరిగాయని మంత్రి తెలిపారు. సమాజంలోని ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ఆర్టీఈ చట్టాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# అభివృద్ధి, సంక్షేమం టిడిపి తోనే సాధ్యం

### టిడిపి పట్టణ అధ్యక్షులు: కొంగనపల్లి మధు



ప్యాపిలి (స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 21 తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని శుక్రవారం పట్టణంలోని 28, 29,36 వార్డులో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల కరపత్రాలను ప్యాపిలి పట్టణ టిడిపి అధ్యక్షులు కొంగనపల్లి మధు, ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రిన్సిపాల్ మధు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులను కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండేళ్లలో ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకురావాలని సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2014-2026 ఉద్యోగ నియామకాలపై సిబిఐ విచారణ జరగాలి

### క్రీడా సంఘాల గుర్తింపు రద్దు చేయాలి - డాక్టర్ పోతుల నాగరాజు




అమరావతి (స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 21ఆంధ్రప్రదేశ్ లో 2014 నుంచి 2026 వరకు జరిగిన ప్రభుత్వ ఉద్యోగ నియామకాలపై సిబిఐ విచారణ జరిపించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్రీడా సంఘాల గుర్తింపును రద్దు చేయాలని ఆర్ పి ఎస్ ఓ ఆర్ ఇ ఎఫ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ పోతుల నాగరాజు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.డాక్టర్ పోతుల నాగరాజు మాట్లాడుతూ... "ఆంధ్రప్రదేశ్ లో నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటం ఆడుతూ, వారి స్వార్థం కోసం రాజకీయం చేస్తూ ఎలాంటి బాధ్యత లేని పాలన చేస్తున్నారు. ఒకరి మీద ఒకరు ఆధిపత్యం కోసం, వారి అక్రమాలు, అవినీతి, రాజకీయాల కోసం నిరుద్యోగ యువతను బలి చేస్తున్నారు.వేల కోట్ల అవినీతి అక్రమాలకు పాల్పడుతూ, వారి అవినీతి రాజకీయాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో కూడా అక్రమాలు చేస్తూ రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. ఈ రెండు ప్రాంతీయ పార్టీలతో ప్రజలు విసుగు చెందారు. చివరికి పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించడం చేతకాలేదు."

**ప్రధాన డిమాండ్లు:**

1. 2014 నుంచి ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ లో చేపట్టిన ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలపై సిబిఐ విచారణ జరపాలి
2. కేంద్రీయ విద్యా సంస్థల్లో, నీట్ , డీఎస్సీ , గ్రూప్ 1, 2 లలో జరిగిన స్పోర్ట్స్ కోటా అడ్మిషన్స్ పై సిబిఐ విచారణ జరపాలి
3. తప్పు చేసిన అధికారులను, ప్రజాప్రతినిధులను కఠినంగా శిక్షించాలి
4. లిరాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్రీడా సంఘాల గుర్తింపులను రద్దు చేయాలి

"ఈ కారణంగానే రిజర్వేషన్ల పరిరక్షణ సమితి ఈ డిమాండ్ చేస్తుంది" అని డాక్టర్ పోతుల నాగరాజు తెలిపారు.

# మద్దిలేటి స్వామి బోర్డు సభ్యుడిగా : క్రిష్టిపాడు చంద్ర





### ఘనంగా సన్మానించిన వాల్మీకి సోదరులు, సహచరులు

ప్యాపిలి (స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 21శ్రీ మద్దిలేటి నరసింహస్వామి ఆలయ బోర్డు సభ్యుడిగా అవకాశం పొందిన క్రిష్టిపాడు చంద్రను వాల్మీకి సోదరులు, తోటి బేల్దారులు ఘనంగా సన్మానించారు. చంద్రకు ఆలయ బోర్డు సభ్యుడిగా అవకాశం లభించడంతో వారు హర్షం వ్యక్తం చేశారుచంద్రతో పాటు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న వారిలో పలువురు బేల్దారి వృత్తిలో ఉన్నారు. తమతో పాటు బేల్దారి వృత్తిలో పనిచేసే తోటి వ్యక్తికి ఆలయ బోర్డులో అవకాశం లభించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వాల్మీకి సోదరులు మాట్లాడుతూ.. తమతో పాటు బేల్దారి వృత్తిలో కొనసాగుతున్న చంద్రకు శ్రీ మద్దిలేటి నరసింహస్వామి ఆలయ బోర్డులో అవకాశం లభించడం ఆనందంగా ఉందన్నారు. తనకు లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల కల్పనకు చంద్ర తన వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మన్నెపు బాలరంగయ్య, కొండయ్య, బంగి నాగరాజు, పరంగి వెంకటేష్, రామాంజి, కృష్ణ, రాజు, శేఖర్, రమేష్, శివ, లచ్చి, రామ్ నాయుడు తదితర వాల్మీకి సోదరులు, తోటి బేల్దారులు పాల్గొని చంద్రకు శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన కార్యవర్గంతో జమియత్ అహ్లె హదీస్ ముందడుగు

### కర్నూలు నగర అధ్యక్షుడిగా ఖాజీ ముతహిర్ జామయీ



(స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 21 కర్నూలు నగర జమియత్ అహ్లె హదీస్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. శుక్రవారం జరిగిన కీలక సమావేశంలో మొత్తం 19 మంది సభ్యులతో కూడిన ఈ నూతన కమిటీని అధికారికంగా ప్రకటించారు. సమాజ సేవ, ధార్మిక ప్రచారం, విద్యాభివృద్ధే ధ్యేయంగా ఈ నూతన బృందం నగర జమియత్ బాధ్యతలను స్వీకరించింది.ఈ నూతన కార్యవర్గానికి అధ్యక్షుడిగా ఖాజీ ముతహిర్ జామయీ హఫీజహుల్లాహ్ ఎన్నుకోబడ్డారు. ఉపాధ్యక్షులుగా అబ్దుల్లా (ఉపాధ్యక్షులు-1), అబ్దుల్ రజాక్ (ఉపాధ్యక్షులు-2) బాధ్యతలు చేపట్టగా, జనరల్ సెక్రటరీగా హాఫిజ్ మంజూర్, జాయింట్ సెక్రటరీలుగా అబ్దుల్ రెహ్మాన్ ఉమ్రి (జాయింట్ సెక్రటరీ-1), ముస్తాక్ (జాయింట్ సెక్రటరీ-2) నియమితులయ్యారు. అలాగే ట్రెజరర్‌గా అబ్దుల్ జలీల్‌తో పాటు మరో 12 మందిని 'మజ్లిసే ఆమిలా' (కార్యవర్గ) సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బాధ్యులు మాట్లాడుతూ--- జమియత్ ఆశయాలు, నియమ నిబంధనలకు సంపూర్ణంగా కట్టుబడి పనిచేస్తామని స్పష్టం చేశారు. ఖుర్ఆన్ మరియు సున్నత్ ప్రబోధించిన దివ్య సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు ధార్మిక, దావత్, విద్యా, సంస్కరణ మరియు సామాజిక సేవా కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం నిజాయితీ, అంకితభావం మరియు ఇఖ్లాస్‌తో తమ వంతు కృషి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన నాయకత్వంలో కర్నూలు నగర జమియత్ అహ్లె హదీస్ మరింత ప్రగతి సాధించి సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని సభ్యులు, మద్దతుదారులు అభినందనలు తెలియజేశారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలకు

# పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలి







### డివిజనల్ అభివృద్ధి అధికారి ఆదోని బాలకృష్ణారెడ్డి,

### ఎంపీడీఓ సయ్యద్ ఉమర్ ఆదేశం

### హోళగుందలో అధికారులతో సమీక్షా సమావేశం

(స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 21 రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు మండల స్థాయి అధికారులు ముందస్తు ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదోని డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (డిడిఓ) బాలకృష్ణారెడ్డి, హోలగుంద ఎంపీడీఓ సయ్యద్ ఉమర్ ఆదేశించారు. గ్రామపంచాయతీ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా హోలగుంద మండలంలో పర్యటించిన ఆయన, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, ఓటర్ల వివరాల పరిశీలన తదితర అంశాలపై అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీడీఓ మాట్లాడుతూ, ప్రచురించిన నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాల జాబితాను సిద్ధం చేయాలని మరియు ఏ ప్రాంతానికి చెందిన ఓటరు ఏ పోలింగ్ స్టేషన్‌లో ఓటు వేయాలో స్పష్టత ఉండేలా మ్యాపింగ్ ప్రక్రియను తప్పులు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపు, ఆన్‌లైన్ నమోదు, ధృవీకరణ ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావులేకుండా జాగ్రత్తలు వహించాలని స్పష్టం చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో మరోసారి తనిఖీ చేసి ఫర్నిచర్, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, భద్రతా ఏర్పాట్లు మరియు ర్యాంప్ సదుపాయం తదితర మౌలిక వసతులను ముందస్తుగా సమకూర్చాలని అధికారులను ఆదేశించారు.పోలింగ్ ఏజెంట్లకు తగిన కూర్చునే స్థలం, పోలింగ్ ప్రక్రియకు అనుకూలమైన ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాతత్వం అత్యంత కీలకమని, గడువులోగా అన్ని పనులను పూర్తి చేసి మండలాన్ని పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో హోలగుంద ఎంపీడీఓ సయ్యద్ ఉమర్, డిప్యూటీ ఎంపీడీఓ చక్రవర్తి, మండల పరిధిలోని వివిధ గ్రామాల పంచాయతీ అభివృద్ధి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కడప ఎంపీ.వైఎస్ అవినాష్ రెడ్డి,నివాసం పై కక్ష సాధింపు భాగంలోనే ఈడి, సోదాలు..!!




కడప (స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 21 నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే ప్రజా నాయకుడు,కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి,అటువంటి నాయకుడి నివాసం పై కేంద్ర, రాష్ట్ర,ప్రభుత్వాలు కలిపి ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులను సోదాలు చేపించడం అక్రమమని వైసిపి రాష్ట్ర ఐటీ వింగ్ జాయింట్ సెక్రెటరీ,పాలకొలను. లక్ష్మీనారాయణ రెడ్డి, వైయస్సార్ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పివి.రాఘవరెడ్డి ,ఆరోపించారు అనంతరం వారు నిర్వహించిన సమావేశం లో మాట్లాడుతూ. కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి మరియుదేవి రెడ్డి,శివశంకర్ రెడ్డి నివాసం మరియు వారి కార్యాలయాలో ఈడి అధికారులు తనిఖీలు చేయడం పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయ న్నారు. ఈ....(ఈడి)..సోదాలు కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగానే కొనసాగుతున్నాయని ప్రజల పక్షం నిలబడితే..ఈడి సోదాలు, అక్రమ కేసులు, ఇదేనా... సుపరిపాలన అంటే..?? రాష్ట్రంలో ఎక్కడ చూసినా అక్రమ కేసులు రాజకీయ కక్ష సాధింపులు,తప్ప.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రానికి చేసింది ఏమీ..?? లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇకనైనా.. కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు ఈడి సోదాలు అక్రమ కేసులు మానుకొని రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని అలాగే రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు .అలాగే జిల్లా వ్యాప్తంగా లక్షలాది ప్రజానీకం కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వెంటే ఉన్నాయని పార్టీ శ్రేణులు కార్యకర్తలు, అభిమానుల ,ప్రజలు కలిసి ఆయన వెంట నడుస్తామని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.

# ప్రకృతి వ్యవసాయ విస్తరణలో పాయింట్ పర్సన్ల పాత్ర కీలకం



ప్యాపిలి(స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 21రైతులకు ప్రకృతి వ్యవసాయంపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడం లో పాయింట్ పర్సన్ల పాత్ర ఎంతో కీలకమని ప్యాపిలి మండల మాస్టర్ ట్రైనర్ చిన్న పుల్లయ్య, మండల నోడల్ బీఆర్సీ ఓనర్ సుధాకర్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం (రైతు సాధికార సంస్థ) ఆధ్వర్యంలో స్థానిక మండల మహిళా సమాఖ్య భవనంలో 2వ బ్యాచ్‌కు చెందిన వి.ఓ పాయింట్ పర్సన్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్దపోదిళ్ల, పోతుదొడ్డి, మెట్టుపల్లి, జలదుర్గం, గార్లదిన్నె క్లస్టర్ల పరిధిలోని పాయింట్ పర్సన్లకు వారి విధులు, బాధ్యతలను వివరించారు. అలాగే వర్షాభావ పరిస్థితులను తట్టుకునేందుకు ఎల్ నినో ప్రభావం, పి.ఎం.డి.ఎస్ విధానం, ఏ-గ్రేడ్ మరియు ఏ.టి.ఎం మోడళ్ల ప్రాముఖ్యతను తెలియజేశారు. పంటల ఎదుగుదలకు ఉపయోగపడే కషాయాలు, జీవామృతం తదితర ద్రావణాలు, గ్రోత్ ప్రమోటర్ల తయారీ మరియు వాటి పనితీరుపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్. సుధాకర్, వేణుగోపాల్, సూర్యనారాయణ, మనోహర్ మరియు వివిధ క్లస్టర్ల పాయింట్ పర్సన్లు పాల్గొన్నారు.

## ఎండి హళ్లిలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



(స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 21 మండల పరిధిలోని ఎండి హళ్లి గ్రామంలో పారిశుద్ధ్య పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయ పాలకమండలి సభ్యులు జి. సుధాకర్ ప్రత్యేక చొరవతో గ్రామంలో పేరుకుపోయిన మురుగు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నారు.పారిశుద్ధ్య మెరుగుదలలో భాగంగా గ్రామంలోని లక్ష్మమ్మ అవ్వ గుడి నుండి ఆర్ అండ్ బి రోడ్డు వరకు, అక్కడ నుండి పెద్ద వంక వరకు పెద్ద డ్రైనేజీ కాలువను తవ్వించారు. అదేవిధంగా ఎస్సీ కాలనీలో నూతన డ్రైనేజీలు ఏర్పాటు చేయడంతో పాటు ఎల్ ఎల్ సి కెనాల్ పూడికతీత పనులు, గ్రామములోని చిన్న కాలువల పూడికతీత పనులను పూర్తి చేయించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న సుధాకర్‌కి ఎండి హళ్లి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, ఎల్ ఎల్ సి టి సి మెంబర్ చంద్ర, బీసీ సెల్ మండల అధ్యక్షుడు నాగరాజు, నాయకులు ప్రభాకర్, శరణప్ప, దాసప్ప తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసిన గుత్తి మాజీ సింగిల్ విండో చైర్మన్ కరిడికొండ సూరి.



గుత్తి(స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 21అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గము గుత్తి మండలం బాట సుంకలమ్మ దేవస్థానానికి శుక్రవారం అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ విచ్చేసిన సందర్భంగా మాజీ సింగిల్ విండో చైర్మన్ కరిడికొండ సూరి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం కాసేపు నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయాల గురించి చర్చించారు. ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

## గుత్తి సిఐ రామారావు కి బి.జె.కే.యం రాయలసీమ జోన్ ఇంచార్జ్ తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో ఘన సన్మానం.



గుత్తి((స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 21అనంతపురం జిల్లా గుత్తి సిఐ ఎం.రామారావు కి 80వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ , జిల్లా కలెక్టర్ ఆనంద్ బాబు జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ జగదీష్ చేతులమీదుగా ఉత్తమ అవార్డు పొందారు.ఈ సందర్భంగా శుక్రవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రామారావుని ని బి.జె.కే.యం రాయలసీమ జోన్ ఇంచార్జ్ తెగదొడ్డి తిమ్మారెడ్డి,విశ్వహిందూ పరిషత్ గుత్తి మండల అధ్యక్షుడు శంకర్ నారాయణ గుప్తా ,గుత్తి కోట పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షుడు పామిరెడ్డి వెంకట్రామిరెడ్డి కొత్తపేట గ్రామం శ్రీ వెంకటేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగేపల్లి లక్ష్మయ్య బిజెపి జిల్లా ఓబీసీ నాయకులు ఎం రామాంజినేయులు మరియు తదితరులు పాల్గొని శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందించారు.

## గుత్తి బాట సుంకులమ్మ వద్ద ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి కి ఘన స్వాగతం పలికిన గుత్తి సూర్యవంశం వడియారాజుల సంఘం.



గుత్తి(స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 21గవర్నర్ కోటాలో అనంతపురం జిల్లాకు చెందిన దళవాయి రమాదేవి ఎమ్మెల్సీగా బాధ్యతలు స్వీకరించి తొలిసారిగా అనంతపురం జిల్లాకు వస్తున్న ఎమ్మెల్సీ రమాదేవికి జిల్లా సరిహద్దులోని గుత్తి బాట సుంకలమ్మ అమ్మవారి దేవాలయం వద్ద కూటమి నాయకులు, వడ్డెర కుల సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా గుత్తి సూర్య వంశ వడియరాజులు సంఘం అధ్యక్షులు పీట్ల చిరంజీవి ఆధ్వర్యంలో ఓసీసీఐ స్టేట్ ప్రెసిడెంట్ లక్ష్మీదేవమ్మ తో కలిసి గజమాల వేసి ఘనంగా సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ ఎమ్మెల్సీ రమాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ అర్చకులు వారి కుటుంబ సభ్యుల పేరు మీద పూజలు చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎంపీ,ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ..అత్యంత వెనుకబడిన వడ్డెర కులానికి చెందిన మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న సీఎం చంద్రబాబుకు వడ్డెర కుల సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఇది కేవలం ఒక పదవి కాదని వెనుకబడిన వర్గాల సాధారికత పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అని వారు పేర్కొన్నారు.

## అమ్మవారి పూజలో పాల్గొన్న మహిళలు,..!!



సిద్ధవటం,(స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 21వరలక్ష్మి వ్రతం పండుగ పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వైఎస్ఆర్ కడప జిల్లా సిద్ధవటం మండలం మాధవరం,1 పార్వతీపురం గ్రామంలో వెలిసిన శ్రీ శీతల గంగమ్మ అమ్మవారిని శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పండుగ సందర్భంగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆలయ పూజారి రంగమ్మ మాట్లాడుతూ అమ్మవారికి గణపతి పూజ, కలిశ పూజ కుంకుమార్చన విశేషమైన అభిషేకాలు నిర్వహించి మహిళలకు పసుపు కుంకుమ గాజులు సమర్పించామని అమ్మవారి ఆశీస్సులతో సకాలంలో వర్షాలు పడి రైతు పంటలు సిరిసంపదలతో పండాలని అమ్మవారిని వేడుకున్నామని తెలిపారు రాత్రికి భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొన్నారు...

# పిల్లల పైచదువులకు భరోసా..
# ఇలా బంపర్ రిటర్న్స్.. 21 ఏళ్లు వచ్చే వరకు చేతికి రూ. 20 లక్షలు!

భారత్‌లో ద్రవ్యోల్బణం అంతకంతకూ పెరిగిపోతోంది. అన్ని ఖర్చులూ పెరిగిపోతున్నాయి. పిల్లల చదువుల ఖర్చులు కూడా ప్రతి సంవత్సరం 7 నుంచి 10 శాతం పెరుగుతున్నాయి. మరోవైపు క్షీణిస్తున్న రూపాయి విలువ కూడా దీనికి అదనం అని చెప్పొచ్చు. ఒకప్పటితో పోల్చితే పిల్లల ఉన్నత చదువుల ప్రణాళిక ఇప్పుడు ఇంకా క్లిష్టంగా మారింది.మయం తెలుగు లక్కీ డ్రాలో పాల్గొని 15 గెలుచుకోండిడీల్స్ చూడండిసమయం తెలుగు లక్కీ డ్రాలో పాల్గొని %ఖ్రాష్ట్రశీఅవ% 15 గెలుచుకోండిగర్భిణుల్లో కాళ్ల వాపు తగ్గించే ఆహారాలు..!డీల్స్ చూడండిగర్భిణుల్లో కాళ్ల వాపు తగ్గించే ఆహారాలు..!అమెజాన్‌లో ఏప్రిల్ 18 వరకు మెగా ఎలక్ట్రానిక్స్ డేస్ ఎ టాప్ బ్రాండ్ స్మార్ట్‌ఫోన్స్, లాప్‌టాప్స్ ఇంకా మరెన్నో వాటిపై 80% వరకు తగ్గింపుడీల్స్ చూడండిఅమెజాన్‌లో ఏప్రిల్ 18 వరకు మెగా ఎలక్ట్రానిక్స్ డేస్ ఎ టాప్ బ్రాండ్ స్మార్ట్‌ఫోన్స్, లాప్‌టాప్స్ ఇంకా మరెన్నో వాటిపై 80% వరకు తగ్గింపు: ద్రవ్యోల్బణం ప్రతి నెలా పెరుగుకుంటూ పోతున్న తరుణంలో పిల్లల చదువులు కూడా భారంగా మారుతున్నాయి. దీంతో ఈ ఆర్థిక సవాలును అధిగమించడానికి ఏం చేయాలనే ప్రశ్న అందరినీ వేధిస్తోంది. దీనికి మనం ఇప్పుడు సమాధానాలు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. భారతీయుల ఆర్థిక ప్రణాళికల్లో పిల్లల చదువులకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుంటారు. బడిలో చేరినప్పటి నుంచి మొదలుకొని.. ఉన్నత విద్య వరకు మొత్తం ఎంత కావాలో ముందుగానే ఆలోచించాల్సిన అవసరం ఉంది. అందుకోసం పిల్లలు చిన్న వయసులో ఉన్నప్పటి నుంచే.. దీర్ఘకాలిక దృష్టితో ఎక్కువ రాబడి అందించే పథకాల్లో ఇన్వెస్ట్ చేయడం ప్రారంభించాలి. అప్పుడు మాత్రమే ఎలాంటి చిక్కులు లేకుండా పిల్లల్ని ఉన్నత చదువులు చదివించడంలో తల్లిదండ్రులు విజయం సాధించొచ్చు.కాస్త పేరున్నటువంటి బడిలో పిల్లల్ని చేర్పించాలంటే సంవత్సరానికి రూ. 1.5 లక్షల వరకు




ఖర్చవుతుంది. ఇతర ఖర్చులు అదనం. స్కూల్‌లో చేర్చినప్పట్నుంచి.. ఉన్నత విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు ఖర్చు ఎంతవుతుందన్నది అంచనా ముందే వేస్కోవాలి. దీనితో ఎంత మొత్తం పెట్టుబడి పెట్టాలనే విషయంపై స్పష్టత వస్తుంది.మొత్తం ఒకేసారి అవసరం ఉండదు కాబట్టి.. దశల వారీగా ఎప్పుడు ఎంత మొత్తం కావాలన్నది తెలుసుకుంటే.. దానికి అనువైన పథకాల్లో ఇన్వెస్ట్ చేసేందుకు వీలవుతుంది. పిల్లల అవసరాలకు పెట్టుబడులు పెట్టేటప్పుడు.. లాంగ్ టర్మ్‌లో మంచి రిటర్న్స్ అందించే వాటినే ఎంచుకోవాలి.పిల్లల చదువుల కోసం పెద్ద మొత్తంలో కూడబెట్టేందుకు ఒక పథకంపైనే ఆధారపడితే చాలదు. సేఫ్‌గా ఉండే రికరింగ్ డిపాజిట్లు మొదలు.. ఎక్కువ నష్టభయం ఉండే షేర్ల వరకు పెట్టుబడులు పెడుతుండాలి. ఈక్విటీ ఫండ్స్‌తో సహా డెట్ పథకాల్ని ఎంచుకోవాలి. ఎక్కువ నష్టభయం ఉండే ఈక్విటీ స్కీమ్స్‌కు ఎంత కేటాయించాలి.. సురక్షిత పథకాలకు ఎంత మళ్లించాలనేది కూడా కీలకం. 10-12 సంవత్సరాల వ్యవధి ఉన్నప్పుడు.. ఈక్విటీ ఆధారిత పెట్టుబడుల్ని ఎంచుకోవాలి. నాలుగైదేళ్లలోనే డబ్బు వెనక్కి రావాలనుకుంటే డెట్ పథకాల్ని పరిశీలించాలి.ఫండ్లలోనూ మదుపు..పిల్లల ప్రత్యేక అవసరాల్ని దృష్టిలో పెట్టుకొని కొన్ని మ్యూచువల్ ఫండ్ కంపెనీలు కూడా ప్రత్యేక పథకాల్ని తీసుకొస్తున్నాయి. చైల్డ్ గిఫ్ట్ ప్లాన్, చైల్డ్ కెరీర్ ప్లాన్ వంటివి ఉంటాయి. సెబీ రూల్స్ ప్రకారం వీటికి ఐదేళ్ల లాకిన్ వ్యవధి ఉంటుంది. లేకపోతే పిల్లలకు 18 ఏళ్లు నిండే వరకు పథకాలు ఉంటాయి. ఈక్విటీల్లో 65 శాతం, డెట్ ఫండ్లలో 35 శాతం వరకు మదుపు చేస్తాయి. వీటిల్లో కాస్త రిస్క్ ఉన్నప్పటికీ.. లాంగ్ టర్మ్‌లో మంచి రిటర్న్స్ వస్తాయని చెప్పొచ్చు.పిల్లల పేరిట పాలసీలతో.తల్లిదండ్రుల మొదటి ప్రాధాన్యం పిల్లల కోసం పొదుపు చేయడమే. అందుకోసమే పలు పెట్టుబడి పథకాల్లో మదుపు చేస్తుంటారు. పిల్లల అవసరాలకు మొత్తం డబ్బు అందుబాటులో ఉంటుందని ఏ పథకం కూడా హామీ ఇవ్వదు. పీపీఎఫ్, మ్యూచువల్ ఫండ్లు, బంగారం, షేర్లు, రియల్ ఎస్టేట్ దేంట్లోనైనా మనం పెట్టుబడి పెడుతూ వెళ్తేనే దీర్ఘకాలంలో లాభాలు అందిస్తాయి.ఉదాహరణకు ఏడాది వయసున్న అమ్మాయి లేదా అబ్బాయికి 21 ఏళ్లు వచ్చే వరకు చేతికి రూ. 20 లక్షలు కావాలనుకుందాం. దీని కోసం పేరెంట్స్.. 12 శాతం వార్షిక రాబడి వచ్చే పథకాల్లో సంవత్సరానికి కనీసం రూ. 25 వేల వరకు మదుపు చేయాల్సి ఉంటుంది. దీనిని కూడబెట్టేందుకు ఎలాంటి అనుకోని పరిస్థితులు కూడా అడ్డురావొద్దు. ఎలాంటి అవాంతరాలు లేకుండా ఉండాలంటే.. పిల్లల కోసం ప్రత్యేకంగా ఉన్న బీమా పాలసీల్ని ఎంచుకోవాలి. పాలసీల్ని కూడా పిల్లల చదువులో భాగం చేస్తే.. ఒకవేళ కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలోనూ వారి చదువు అవాంతరం ఏర్పడదు.

# అంచనాల్ని మించినా ఇన్ఫోసిస్‌కు
# పెద్ద దెబ్బ.. పడిపోతున్న షేరు.. టార్గెట్ ప్రైస్ తగ్గింపు!




దిగ్గజ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్.. గురువారం రోజు నాలుగో త్రైమాసికం ఫలితాల్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. కంపెనీ నికర లాభం రూ. 7969 కోట్లుగా నమోదు కాగా.. ఇది అంచనాల్ని మించి రాణించిందని పేర్కొంది. మొత్తం రూ. 28 డివిడెండ్ కూడా ప్రకటించింది. అయితే అంచనాల్ని మించి రాణించినప్పటికీ.. ఇన్ఫోసిస్ స్టాక్ శుక్రవారం సెషన్‌లో పతనం అవుతోంది.సమయం తెలుగు లక్కీ డ్రాలో పాల్గొని 15 గెలుచుకోండిడీల్స్ చూడండిసమయం తెలుగు లక్కీ డ్రాలో పాల్గొని 15 గెలుచుకోండిగర్భిణుల్లో కాళ్ల వాపు తగ్గించే ఆహారాలు..!డీల్స్ చూడండిగర్భిణుల్లో కాళ్ల వాపు తగ్గించే ఆహారాలు..!అమెజాన్‌లో ఏప్రిల్ 18 వరకు మెగా ఎలక్ట్రానిక్స్ డేస్ ఎ టాప్ బ్రాండ్ స్మార్ట్‌ఫోన్స్, లాప్‌టాప్స్ ఇంకా మరెన్నో వాటిపై 80% వరకు తగ్గింపుడీల్స్ చూడండిఅమెజాన్‌లో ఏప్రిల్ 18 వరకు మెగా ఎలక్ట్రానిక్స్ డేస్ ఎ టాప్ బ్రాండ్ స్మార్ట్‌ఫోన్స్, లాప్‌టాప్స్ ఇంకా మరెన్నో వాటిపై 80% వరకు తగ్గింపుదేశంలోనే రెండో అతిపెద్ద ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ క్యూ4 (జనవరి- మార్చి) ఫలితాల్ని విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే కంపెనీ ఫలితాల్లో అంచనాల్ని మించి రాణించినా కూడా.. స్టాక్ మాత్రం శుక్రవారం సెషన్లో పడిపోతోంది. సెషన్ ఆరంభంలోనే తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటోంది. స్టాక్ మార్కెట్ సూచీలు కూడా పతనం అవుతున్నాయి. ఆరంభంలో భారీ నష్టాలు ఉండగా.. క్రమక్రమంగా కోలుకుంటున్నాయి. ఈ వార్త రాసే సమయంలో బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 160 పాయింట్ల నష్టంతో 72 వేల 300 మార్కు పైన ట్రేడవుతోంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ స్వల్ప నష్టాలతో 21 వేల 950 మార్కు వద్ద కొనసాగుతోంది.ఇన్ఫోసిస్ స్టాక్ ఇవాళ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటున్న క్రమంలో ఇంట్రాడేలో 3 శాతం వరకు నష్టపోయింది. కిందటి సెషన్లో సంస్థ ఫలితాలకు ముందు స్వల్ప లాభాల్లో ముగిసిన ఇన్ఫోసిస్.. ఇవాళ మాత్రం ప్రారంభంలోనే 2 శాతానికిపైగా నష్టపోయింది. కిందటి సెషన్‌లో షేరు రూ. 1419.25 వద్ద ముగియగా ఇవాళ రూ. 1385 వద్ద ఓపెన్ అయింది. తర్వాత కూడా ఇంట్రాడేలో అలాగే కొనసాగింది. రూ. 1378.75 వద్ద సెషన్ కనిష్టాన్ని తాకింది.ప్రస్తుతం వార్త రాసే సమయంలో ఒక శాతానికిపైగా పతనంతో రూ. 1403.65 వద్ద ఉంది. ఇన్ఫోసిస్ మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 5.81 లక్షల కోట్ల వద్ద ఉంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ట విలువ రూ. 1733 కాగా.. కనిష్ట విలువ రూ. 1215 గా ఉంది.ఇన్ఫోసిస్ మంచి ఫలితాలనే నమోదు చేసినప్పటికీ.. భవిష్యత్తులో వృద్ధికి దోహదం చేసేలా చర్యలు కనిపించలేదని విశ్లేషిస్తున్నారు నిపుణులు. పాజిటివ్ బిజినెస్ అవుట్‌లుక్‌ను మెయింటెయిన్ చేయలేకపోతోందని.. ఇది బలహీన ఫలితాల్ని సూచిస్తుందని చెబుతున్నారు.నికర లాభం ఏకీకృత ప్రాతిపదికన ఇన్ఫోసిస్ సంస్థకు 30 శాతం పెరిగి రూ. 7969 కోట్లు వచ్చినప్పటికీ.. ఆదాయంలో మాత్రం అంచనాల్ని అందుకోలేదు. దాదాపు 13 బ్రోకరేజీ సంస్థలు సగటున రూ. 38,413 కోట్లు సమీక్షా త్రైమాసికంలో ఆదాయం వస్తుందని అనుకున్నా.. అది రూ. 37,923 కోట్లుగానే నమోదైంది.ప్రస్తుతం స్టాక్ పడిపోతున్నా.. కొన్ని బ్రోకరేజీ సంస్థలు ఇప్పటికీ బై రేటింగ్, న్యూట్రల్ రేటింగ్ కొనసాగిస్తున్నాయి. అయితే టార్గెట్ ప్రైస్ మాత్రం తగ్గించడం గమనార్హం. దీంతో రానున్న రోజుల్లో ఈ స్టాక్ ధర మరింత పడిపోయే ప్రమాదం ఉందన్నమాట. అంతకుముందు ఇచ్చిన టార్గెట్ ప్రైస్‌ను కాస్త తగ్గించాయి. అయినప్పటికీ చాలా వరకు ప్రస్తుత ధరతో పోలిస్తే 10 శాతానికిపైగానే ఎక్కువ ఉందని చెప్పొచ్చు.టార్గెట్ ప్రైస్ ఇలా..నువామా టార్గెట్ ప్రైస్‌ను రూ. 1720 గా అంచనా వేసింది. బై రేటింగ్ ఇచ్చింది. ఇది ప్రస్తుత ధరతో పోలిస్తే 21 శాతం ఎక్కువే. జెఫరీస్ టార్గెట్ ప్రైస్ రూ. 1630గా, మోతీలాల్ ఓస్వాల్ రూ. 1650 గా అంచనా వేసింది. నోమురా మాత్రం న్యూట్రల్ రేటింగ్ ఇచ్చి టార్గెట్ ప్రైస్ ప్రస్తుతం ఉన్న రూ. 1400 గా నే పేర్కొనడం గమనార్హం. ప్రభుదాస్ లిల్లాధర్ .. ఇన్ఫీ టార్గెట్ ప్రైస్‌ను రూ. 1375 గా పేర్కొంది. ఇది ప్రస్తుత ధరతో పోలిస్తే ఇంకా తక్కువ.

# డ్రాగన్‌పై గురిపెట్టి.. ఫిలిప్పీన్స్‌కు
# బ్రహ్మాస్త్రాన్ని అప్పగించిన భారత్.. ఇక ఆట మొదలు..!

మన పొరుగున ఉన్న చైనాకు మన పట్ల ఎంత అక్కసు వెళ్లగక్కుతుందో తెలిసిందే. భారత్‌ను దెబ్బతీయడం కోసం అది ఏం చేయడానికైనా వెనుకాడదు. పాకిస్థాన్‌తో చెలిమి చేస్తూ.. ఆ దేశానికి ఆయుధాలను విక్రయించడంతోపాటు మన పొరుగు దేశాలన్నింటినీ తన వైపు తిప్పుకుంటున్న సంగతి కూడా తెలిసిందే. చైనాకు చెక్ పెట్టడం కోసం భారత్ ఇప్పుడు దాని శత్రు దేశాలను తన వైపు తిప్పుకుంటోంది. కీలకమైన ఆయుధాల విక్రయించేందుకు కూడా ఒప్పందాలు కుదుర్చుకుంటోంది.ప్రధానాంశాలు:ఫిలిప్పిన్స్‌కు బ్రహ్మోస్ క్షిపణులను అప్పగించిన భారత్2022 జనవరిలోనే ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందంచైనాతో ముప్పు నేపథ్యంలో భారత్‌ను ఆశ్రయించిన ఫిలిప్పిన్స్‌వరమయం తెలుగు లక్కీ డ్రాలో పాల్గొని15 గెలుచుకోండిడీల్స్ చూడండిసమయం తెలుగు లక్కీ డ్రాలో పాల్గొని 15 గెలుచుకోండిగర్భిణుల్లో కాళ్ల వాపు తగ్గించే ఆహారాలు..!డీల్స్ చూడండిగర్భిణుల్లో కాళ్ల వాపు తగ్గించే ఆహారాలు..!అమెజాన్‌లో ఏప్రిల్ 18 వరకు మెగా ఎలక్ట్రానిక్స్ డేస్ ఎ టాప్ బ్రాండ్ స్మార్ట్‌ఫోన్స్, లాప్‌టాప్స్ ఇంకా మరెన్నో వాటిపై 80% వరకు తగ్గింపుడీల్స్ చూడండిఅమెజాన్‌లో ఏప్రిల్ 18 వరకు మెగా ఎలక్ట్రానిక్స్ డేస్ ఎ టాప్ బ్రాండ్ స్మార్ట్‌ఫోన్స్, లాప్‌టాప్స్ ఇంకా మరెన్నో వాటిపై 80% వరకు తగ్గింపుభారత్ ప్రపంచంలోకెల్లా అతిపెద్ద ఆయుధ దిగుమతిదారు అనే సంగతి తెలిసిందే. ప్రపంచ ఆయుధ దిగుమతుల్లో 11 శాతం వాటా మనదే. ఓ పాకిస్థాన్, మరో పక్క చైనా.. ఇంకో పక్క ఉగ్రవాదం నుంచి ఎదురవుతోన్న సవాళ్లను ఎదుర్కోవడానికి మన దేశం సైన్యాన్ని పటిష్టం చేయడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సి వస్తోంది. అందులో భాగంగానే రష్యా,



అమెరికా, ఫ్రాన్స్ తదితర దేశాల నుంచి అత్యాధునిక ఆయుధాలను కొనుగోలు చేస్తోంది. ఇన్నాళ్లపాటు ఆయుధాల దిగుమతులకే పరిమితమైన భారత్.. ఇప్పుడు ఆయుధాలను ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంది.భారత్ తాజాగా తోటి ఆసియా దేశమైన ఫిలిప్పిన్స్‌కు బ్రహ్మోస్ క్షిపణులను ఎగుమతి చేసింది. భారత్-రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ సూపర్ సోనిక్ మిస్సైళ్లను ఫిలిప్పిన్స్ మెరైన్ కార్పొరేషన్‌కు అప్పగించింది. బ్రహ్మోస్ మిస్సైల్ సిస్టమ్ శుక్రవారం ఫిలిప్పిన్స్‌కు చేరుకుంది. బ్రహ్మోస్ క్షిపణుల కోసం భారత్, ఫిలిప్పిన్స్ మధ్య 2022 జనవరిలోనే 375 మిలియన్ డాలర్ల ఒప్పందం కుదిరింది.ఈ ఒప్పందంలో భాగంగా మూడు ఎక్స్‌పోర్ట్ వేరియంట్ల బ్రహ్మోస్ మిస్సైల్ వెపన్ సిస్టమ్‌లను మనీలాకు అందజేశారు. ఒక్కో సిస్టమ్‌లో రెండు మిస్సైల్ లాంఛర్లతోపాటు ఓ రాడార్, ఓ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఉంటాయి. ఈ మిస్సైల్ లాంఛర్ల నుంచి పది సెకన్ల వ్యవధిలో రెండు మిస్సైళ్లను ప్రయోగించొచ్చు. ఈ క్షిపణులను నేల మీది నుంచి మాత్రమే కాకుండా.. జలాంతర్గాములు, నౌకలు, ఎయిర్‌క్రాఫ్ట్‌ల నుంచి కూడా ప్రయోగించవచ్చు. ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరిన రెండేళ్ల తర్వాత తొలి బ్యాచ్ బ్రహ్మోస్ క్షిపణులు భారత్ నుంచి ఫిలిప్పిన్స్ చేరాయి.భారత్ ఆయుధాలను ఎగుమతి చేయడం ఇదే ప్రథమం కాదు. డోర్నియర్-228 ఎయిర్‌క్రాఫ్ట్, ఆర్టిల్లరీ గన్స్, ఆకాశ్ మిస్సైళ్లు, రాడార్లు, పినాక రాకెట్లు, థర్మల్ ఇమేజర్లు తదితర చిన్న చిన్న ఆయుధాలను భారత్ ఇప్పటి దాకా ఎగుమతి చేసింది. కానీ ఫిలిప్పిన్స్‌తో కుదుర్చుకున్న బ్రహ్మోస్ ఒప్పదం భారత్‌కు అతిపెద్ద మిలటరీ ఎగుమతుల ఒప్పందమని చెప్పొచ్చు.ఇది కేవలం ఆయుధాల ఎగుమతి.. విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించడానికి మాత్రమే పరిమితమైన ఒప్పందం కాదు. చైనాను నిలువరించే ప్రయత్నాల్లోనూ ఇదో ముందడుగు కానుంది. ఎందుకంటే.. చైనాకు సరిహద్దు వివాదాలు మన దేశానికే పరిమితం కాలేదు. దాదాపుగా పొరుగున ఉన్న అన్ని దేశాలతోనూ డ్రాగన్‌కు వివాదాలున్నాయి. ఇక దక్షిణ చైనా సముద్రం విషయంలోనైతే తైవాన్ నుంచి ఇండోనేసియా దాకా ఆ సముద్రంతో తీరం పంచుకుంటోన్న పలు దేశాలతో చైనాకు వివాదాలు ఉన్నాయి. ఇప్పుడు ఫిలిప్పిన్స్‌కు బ్రహ్మోస్ క్షిపణుల విక్రయం తర్వాత.. ఈ ప్రాంతంలో భారత్ నుంచి ఆయుధాల కొనుగోలుకు మిగతా దేశాలు కూడా ముందుకొచ్చే అవకాశం ఉంది.అమెరికా, ఫ్రాన్స్, రష్యా, చైనాలు ప్రపంచంలోనే అతిపెద్ద ఆయుధ ఎగుమతిదారులుగా ఉన్నాయి. రష్యా ప్రస్తుతం ఉక్రెయిన్‌తో యుద్ధం కారణంగా ఇతర దేశాలకు ఆయుధాలను ఎగుమతి చేసే పరిస్థితుల్లో లేదు. ఇక అమెరికా ఆయుధాల ధర చాలా ఎక్కువ. ఫ్రాన్స్ విషయంలోనూ ధర అవరోధంగా మారుతుంది. చైనా ఆయుధాల ధర తక్కువే అయినప్పటికీ.. వాటి విశ్వసనీయత ప్రశ్నార్థకం. ఈ పరిస్థితులను తనకు అనుకూలంగా మలుచుకొని.. ఆయుధాలను ఎగుమతి చేసే టాప్-10 దేశాల్లో ఒకటిగా మారే దిశగా భారత్ అడుగులేస్తోంది.

# వాట్సాప్‌లో మరో
# ఇంట్రెస్టింగ్ ఫీచర్. ఇక ఆ సమస్యలకు చెక్




ఇటీవల కాలంలో యువత ఎక్కువగా వాట్సాప్‌ను వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మెటా యాజమన్యంలోని వాట్సాప్ కూడా వినియోగదారుల మంచి అనుభూతిని ఇవ్వాలనే లక్ష్యంతో కొన్ని నెలలుగా అనేక ఫీచర్లపై పని చేస్తోంది.వాట్సాప్ తాజాగో మరొక ఫీచర్‌ను అప్‌డేట్ చేసే అవకాశం ఉందని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇది మీరు ముందుగా ఎవరికి టెక్స్ట్ చేయాలో నిర్ణయించడంలో మీకు సహాయపడవచ్చని చెబుతున్నారు. ఇటీవల ఆన్‌లైన్‌లో ఉన్న పరిచయాల జాబితాను మీకు చూపే ఫీచర్‌పై వాట్సప్ పని చేస్తుందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాట్సాప్ తాజా ఫీచర్ గురించి వివరాలను తెలుసుకుందాం.వాట్సాప్ బీటా వినియోగదారులకు ఇటీవల ఇన్‌స్టంట్ మెసేజింగ్ ప్లాట్‌ఫారమ్‌లో యాక్టివ్‌గా ఉన్న పరిచయాల జాబితాను చూపుతుంది. ఇటీవల ఆన్‌లైన్‌లో ఉన్న కొన్ని ఎంపిక చేసిన పరిచయాలు మాత్రమే ఈ జాబితాలో చూపుతాయని గమనించాలి. మీరు మెసేజింగ్ ప్లాట్‌ఫారమ్‌లో ఇటీవల ఎవరు యాక్టివ్‌గా ఉన్నారో? మీ టెక్స్ట్‌లకు సమాధానం ఇవ్వడానికి లేదా ముందుగా మీ కాల్‌లను పికప్ చేసే అవకాశం ఉన్నవారిని తనిఖీ చేయాలనుకుంటే ఈ ఫీచర్ ఉపయోగకరంగా ఉంటుంది. ఈ ఫీచర్ ప్రతి కాంటాక్ట్‌కు సంబంధించిన కార్యాచరణ స్థితిని వ్యక్తిగతంగా తనిఖీ చేయాల్సిన అవసరాన్ని తీసివేయడం ద్వారా వినియోగదారుల సందేశ అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. వినియోగదారుల గోప్యతను దృష్టిలో ఉంచుకుని బీటా సమాచార నివేదిక ఈ జాబితాలలో వినియోగదారులు చివరిసారిగా చూసిన మరియు ఆన్‌లైన్ స్థితిని చూపదు.ప్రస్తుతానికి గూగుల్ ప్లే స్టోర్ ద్వారా ఆండ్రాయిడ్ కోసం వాట్సాప్ బీటాకు సంబంధించిన తాజా వెర్షన్‌కి అప్‌డేట్ చేసే ఎంపిక చేసిన బీటా టెస్టర్‌ల సమూహానికి కొత్త ఫీచర్ అందుబాటులో ఉంది. రాబోయే వారాల్లో ఇది మరింత మంది వినియోగదారులకు అందుబాటులోకి వస్తుందని భావిస్తున్నారు. మీ పరిచయాలతో ఇంటరాక్ట్ అయ్యేలా ప్రోత్సహించడానికి కమ్యూనికేషన్ అనుభవాన్ని మెరుగుపరచడానికి ఉద్దేశించబడింది. చాట్‌ల జాబితా దిగువన ఉంచబడిన ఈ ఫీచర్ వినియోగదారులకు వారి కొనసాగుతున్న చాట్‌లకు అంతరాయం కలిగించకుండా సంభావ్య కొత్త సంభాషణలకు అప్రయత్నంగా యాక్సెస్‌ను అందిస్తుంది. కొత్త చాట్‌లను ప్రారంభించడం కోసం సూచనలను స్వీకరించకూడదని ఇష్టపడే వినియోగదారులు చాట్‌ల జాబితా దిగువన ఉన్న ప్రత్యేక విభాగాన్ని మూసివేయడం ద్వారా సులభంగా నిలిపివేయవచ్చు.

## నాలుగో రోజూ స్టాక్
## మార్కెట్లలో నష్టం.. నెస్లే ఇండియాకు భారీ పతనం..!



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం వరుసగా నాలుగో రోజు నష్టాలతో ముగిశాయి. తొలుత లాభాలతోనే సూచీలు ట్రేడయినా బ్యాంకింగ్ స్టాక్స్ పతనం కావడంతో నష్టాలతోనే ముగిశాయి. అమెరికా ద్రవ్యోల్బణం ఆందోళనకర రీతిలోనే కొనసాగుతుండటంతో యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గించే విషయమై మరింత జాప్యమయ్యే సంకేతాలు వెలువడటంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలహీన పడింది.ఫలితంగా బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 455 పాయింట్లు (0.63శాతం) నష్టపోయి, 72,489 పాయింట్ల వద్ద నష్టపోయింది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 152 పాయింట్ల నష్టంతో 21,996 పాయింట్ల వద్ద స్థిర పడింది. సెన్సెక్స్’లో నెస్లే ఇండియా, టైటాన్, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ, టాటా మోటార్స్ స్టాక్స్ 2-3శాతం నష్టపోగా, ఐటీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, బజాజ్ ఫిన్ సర్వ్ స్టాక్స్ కూడా నష్టాలతోనే ముగిశాయి.నెస్లే ఇండియా తన మిల్క్ పొడిలో పంచదార కలిపిందని ఆంగ్ల దిన పత్రికలో వచ్చిన వార్తలను కేంద్రం సుమోటోగా స్వీకరించి విచారణకు ఆదేశించింది. దీంతో నెస్లే ఇండియా షేర్ భారీగా నష్టపోయింది. జస్ట్ డయల్ గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో 32 శాతం గ్రోత్ సాధించి రూ.115.6 కోట్ల నికర లాభం గడించిందన్న వార్తలతో ఆ సంస్థ షేర్ 13 శాతం పుంజుకున్నది. ఇక దేశీయ స్టాక్ మార్కెట్ లో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ గురువారం రూ.లక్ష కోట్లు తగ్గి రూ.393.26 లక్షల కోట్లకు పడిపోయింది. బీఎస్ఈ 30 ఇండెక్సులో 1930 స్టాక్స్ నష్టాలతో, 1867 స్టాక్స్ లాభాలు గడించగా, 132 స్టాక్స్ యధాతథంగా ముగిశాయి.

## వాట్సాప్‌లో ఇంట్రెస్టింగ్ ఫీచర్..
## ఆన్‌లైన్‌లో ఎవరు ఉన్నారో చెప్పేస్తుంది



ప్రతీ ఒక్కరి స్మార్ట్ ఫోన్‌లో కచ్చితంగా ఉండే యాప్స్‌లో వాట్సాప్ ముఖ్యమైంది అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆదరణ కలిగిన యాప్స్‌లో ఇదీ ఒకటి.ఎప్పటికప్పుడు యూజర్ల అవసరాలకు అనుగుణంగా కొంగొత్త ఫీచర్లను తీసుకొస్తుంది కాబట్టే వాట్సాప్‌కు ఇంతటి ఆదరణ లభిస్తోంది. ఇదిలా ఉంటే తాజాగా వాట్సాప్ మరో ఇంట్రెస్టింగ్ ఫీచర్‌ను తీసుకొచ్చే పనిలో పడింది.సాధారణంగా వాట్సాప్‌లో మనకు తెలిసిన వ్యక్తి ఆన్‌లైన్‌లో ఉన్నాడో లేదో ఎలా తెలుస్తుంది.? ఇందుకోసం సదరు వ్యక్తి ప్రొఫైల్‌ను క్లిక్ చేసి చూడాలి. ఒకవేళ ఆన్‌లైన్‌లో ఉంటే ఆన్‌లైన్‌లో ఉన్నట్లే లేదంటే లాస్ట్ సీన్ ఎప్పుడుందో కనిపిస్తుంది. మరి అలా కాకుండా ఆన్‌లైన్‌లో ఎవరెవరు ఉన్నారో వారి జాబితాను ఒకచోట చూపిస్తే ఎలా ఉంటుంది.? అచ్చంగా ఇలాంటి ఫీచర్‌నే తీసుకొచ్చే పనిలో పడింది వాట్సాప్. ప్రస్తుతం ఈ ఫీచర్ టెస్టింగ్ స్టేజ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం వాట్సాప్‌లో మనం ఎవరితోనైనా చాట్ చేయాలంటే కింద కుడివైపు ఉండే ‘ప్లస్’ సింబల్‌ను క్లిక్ చేసి చాట్‌ను సెలక్ట్ చేసుకొని మెసేజ్ చేస్తుంటాం. వాట్సాప్ తీసుకురానున్న ఈ కొత్త ఫీచర్ సహాయంతో ‘ప్లస్’ బటన్‌పై క్లిక్ చేయగానే ఆన్‌లైన్‌లో ఎవరు ఉన్నారో ఒక లిస్ట్ ప్రత్యక్షమవుతుంది. 2.24.9.14 వెర్షన్‌తో ఆండ్రాయిడ్ యూజర్ల కోసం ఈ కొత్త ఫీచర్ బీటా టెస్టింగ్ జరుగుతోంది. ఎవరైతే రీసెంట్‌గా ఆన్‌లైన్‌లో ఉన్నారో వారి వివరాలను ఒక చోట చూపిస్తుంది.మరో ఫీచర్..ఇక స్టేటస్‌కు సంబంధించిన వాట్సాప్ మరో ఇంట్రెస్టింగ్ ఫీచర్‌ను పరిచయం చేయనుంది. యూజర్ల ఎంగేజ్‌మెంట్ కోసం ఈ కొత్త ఫీచర్‌ను తీసుకొస్తోంది. మన కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వారు ఎవరైనా కొత్తగా స్టేటస్ పెడితే వెంటనే పలానా వ్యక్తి స్టేటస్ పెట్టినట్లు మీకు ఒక నోటిఫికేషన్ వస్తుంది. ప్రస్తుతం ఈ ఫీచర్‌ను పరీక్షిస్తున్నారు. త్వరలోనే యూజర్లందరికీ ఈ కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చే పనిలో పడింది వాట్సాప్.

## పవర్‌ఫుల్ ల్యాప్‌టాప్‌లు..
## కేవలం 20 వేల లోపే.. అద్భుతమైన ఫీచర్స్



7 జనరేషన్ /14 11. ఈ ల్యాప్‌టాప్ ధర రూ. 89,990 అయినప్పటికీ మీరు దీన్ని అమెజాన్‌లో రూ.17,990కి పొందవచ్చు. ఈ ల్యాప్‌టాప్‌పై యజమాని 6 నెలల వారంటీ కూడా ఇచ్చారు.మీరు 11.6-అంగుళాల డిస్‌ప్లే, స్టోరేజీ, 11తో ల్యాప్‌టాప్‌ను చాలా చౌక ధరలో పొందవచ్చు. దీని ధర రూ. 28,990 అయినప్పటికీ మీరు దీన్ని అమెజాన్‌లో రూ. 18,990కి పొందవచ్చు.640: మీరు 10వ తరం ల్యాప్‌టాప్‌ను కేవలం రూ. 16,799కి పొందవచ్చు. మీకు కావాలంటే మీరు దీన్ని నో కాస్ట్ పై కూడా కొనుగోలు చేయవచ్చు. దాని నెలవారీ కోసం మీరు కేవలం రూ. 814 చెల్లించాలి. ఈ ల్యాప్‌టాప్ టచ్‌స్క్రీన్ ఫీచర్‌తో వస్తుంది.: మీరు ఈ 14 అంగుళాల డెల్ ల్యాప్‌టాప్‌ను కేవలం రూ. 21,974కి పొందవచ్చు. మీరు ఎటువంటి ఖర్చు లేకుండా 11 (అప్‌గ్రేడ్ చేసిన) ల్యాప్‌టాప్‌ను కూడా కొనుగోలు చేయవచ్చు. దీని నెలవారీ రూ. 1,065 మాత్రమే.15: ఈ ల్యాప్‌టాప్ అసలు ధర రూ. 33,990 అయినప్పటికీ, మీరు దీన్ని నుండి 38 శాతం తగ్గింపుతో కేవలం రూ. 20,990కి కొనుగోలు చేయవచ్చు. ఈ ల్యాప్‌టాప్ పైన పేర్కొన్న ల్యాప్‌టాప్‌ల మాదిరిగా సెకండ్ హ్యాండ్ కాదు.



## అమెరికలో కలవర పెడుతున్న
## భారత విద్యార్థుల మరణాలు..ఎఫ్ఐడీఎస్ సీరియస్!

గతేడాది నవంబర్ నుంచి ఇప్పటి వరకు దాదాపు 11 మంది విద్యార్థులు వేర్వేరు పరిస్థితిల్లో అమెరికాలో ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఒక్కసారిగా యావత్ భారత్ తీవ్ర భయాదోళనలు వ్యక్తం చేసింది.నిజానికి మన దేశం నుంచి వేలాది మంది విద్యార్థులు ఉన్నత చదువులకై అమెరికా వైపుకే మొగ్గు చూపుతుంటారు. ఇప్పుడు ఆ దేశం సురక్షితమేనే అనే సందేహాలు అందరిలోనూ మెదలయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయా మరణాలపై దర్యాప్తు చేస్తున్న ప్రవాస భారతీయులకు సంబంధించిన ఫౌండేషన్ ఫర్ ఇండియా అండ్ ఇండియన్ దయాస్పోరా స్టడీస్(ఎఫ్ఐఐడీఎస్) చాలా షాకింగ్ విషయాలు వెల్లడించింది.ఈ ఘటనలు పునారావృత్తం కాకుండా యూఎస్ అధికారులు, విశ్వవిద్యాలయాలు సంస్థలు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని కోరింది. అంతేగాదు అమెరికాలో ఉండే భద్రతపై పరిజ్ఞానం లేకపోవడం వల్ల పర్యావరణ మరణాలు(మోనాక్సైడ్ విషప్రయోగం, అల్పోష్ణస్థితి), ఆత్మహత్యలు చేసుకునేలా ప్రేరిపించే మానసిక సమస్యలు వల్ల అనుమానాస్పద మరణాలు, హింసాత్మక నేరాలు జరిగినట్లు సర్వేలో వెల్లడించింది. ఆయా కారణాల వల్ల బాధిత విద్యార్థులు మరణాలకు కారణమని ఎఫ్ఐఐడీఎస్ సర్వేలో తేలిందియూఎస్‌లో విద్య అనేది చాలామంది భారతీయ విద్యార్థుల కల అని పేర్కొంది. ఈ భయానక ఘటనలు ఒక్కసారిగా భారత సంతతి విద్యార్థులు, వారి కుటంబాల్లో తీవ్ర భయాందోళనలను రేకెత్తించాయని వెల్లడించింది. ప్రస్తుతం యూఎస్‌లో దాదాపుగా రెండు లక్షలకు పైగా భారత సంతతి విద్యార్థులు ఉన్నట్లు పేర్కొంది. మొత్తం విదేశీ విద్యార్థులలో సుమారు 25% మంది విద్యార్థుల నుంచి ఫీజులు, ఖర్చులు రూపంలో అమెరికా దాదాపు రూ. 900 కోట్లు వరకు ఆర్జిస్తోందని ఎఫ్ఐఐడీఎస్ చీఫ్ ఖండేరావ్ కాండే అన్నారు. ఈ మరణాలు పెరిగినట్లయితే ఆ ఆదాయానికి గండి పడే అకాశాలు ఉండటమే గాక యూఎస్ విశ్వవిద్యాలయాల భద్రతపై తీవ్ర స్థాయిలో అనుమానాలు వ్యక్తం అయ్యే ప్రమాదం లేకపోలేదని ఎఫ్ఐఐడీఎస్ హెచ్చరించింది.అంతేగాదు దీన్నే అదనుగా చూసుకుని కొందరూ అమెరికా సమాజంపై ద్వేషపూరిత నేరాలకు ఆజ్యం పోసి భారతీయ అమెరికా కమ్యూనిటీ చుట్టూ పుకార్లు వ్యాపించేలా చేస్తున్నట్లు ఎఫ్ఐఐడీఎస్ నివేదికలో పేర్కొంది. ఈ నేపథ్యంలోనే ఎఫ్ఐఐడీఎస్ భారతీయ అమెరికన్ విద్యార్థులు ఆందోళనలు, భద్రతకు సంబంధించిన సర్వేను ప్రారంభించింది. ఆసక్తిగల భారత సంతతి విద్యార్థులు ఈ ఎప్ఐఐడీఎస్ వెబ్‌సైట్‌లోని సర్వేలో పాల్గొని తామ ఎదుర్కొంటున్న భయాందోళనలు గురించి వెల్లడించాలని పిలుపునిచ్చింది.అంతేగాదు అంతర్జాతీయ విద్యార్థులు ఎదుర్కొంటున్న భద్రత, శ్రేయస్సుకి సంబంధించిన ఆందోళనలు పరిష్కరించేలా యూఎస్ అధికారులు కొన్ని చర్యలు తీసుకోవాలని కోరింది ఎఫ్ఐఐడీఎస్సురక్షిత విద్యను పెంపొందించడం: చాలామంది విదేశీ విద్యార్థులుకు తాము ఉన్న నిర్దిష్ట ప్రాంతాల్లో జరిగే నేరాలు, ప్రమాదాల పట్ల అవగాహన ఉండకపోడచ్చు . అందువల్ల విద్యాపరంగా సురక్షితంగా ఉండే ప్రాంతాల్లో ఉండేలా నిర్ణయాలు తీసుకునేలా సమాచారం అందించడం లేదా శక్తిమంతంగా ఎలా ఎదుర్కొవాలే అవగాహన కల్పించడం వంటివి చేయాలి.రెస్క్యూ విధానాలు మెరుగుపరచడం: అత్యవసర పరిస్థితుల్లో లేదా ప్రమాదంలో ఉన్న విద్యార్థుల భద్రత లేదా వారి క్షేమం నిర్ధారించేలా తక్షణ ప్రతిస్పందన, సమర్థవంతమైన రెస్క్యూ విధానాలు చాలా ముఖ్యమైనవి. దీని వల్ల అంతర్జాతీయ విద్యార్థుల ప్రమాదాలను నియంత్రించగలుగుతాం. తద్వార విద్యారుల జీవితాలను కాపాపడి వస్తారు.

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool |
Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com